జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి

- ఘనంగా మహాత్మాగాంధీ 155వ జన్మదిన వేడుకలు
- మహాత్ముని విగ్రహాలకు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : నేడు సమాజంలో ప్రజలంతా స్వేచ్ఛాయుత జీవితం గడుపుతున్నారంటే నాడు బ్రిటీష్ వాలకుండా తరిమికొట్టేందుకు మహాత్ముడు చూపిన అహింసే మార్గమే నేటి తరానికి దిక్సూచి అని జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక సర్పంచ్ దురియా, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా స్థానిక పాత బస్టాండ్ కోదలి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక చెత్త నుండి సంపద కేంద్రం వద్ద ఈవోపీఆర్డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ల నేతృత్వంలో ఏర్పాటు చేసిన మహాత్ముని జయంతి కార్యక్రమానికి సర్పంచ్ పుష్పలత తో పాటు జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ గోపి నాయక శారదలు ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. శాంతి యుతమనే కొత్తమార్గాన్ని పరిచయం చేసిన మహానుభావుడు గాంధీ అని కొనియాడారు. నేడు ప్రజలంతా స్వేచ్ఛాయుత జీవితం గడుపుతున్నామంటే ఇటువంటి ఎందరో మహానీయుల త్యాగాల ఫలితమేనన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నూరు బాబు, ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చింతాడ జయలక్ష్మి, మండల కోప్షన్ సభ్యులు నాజర్ వల్లీ, ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన తెదేపా నాయకులు లక్కోజు నాగభూషణం, రీమల ఆనందరావు, జనసేన మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి (పండు), పంచాయతీ వార్డు సభ్యుడు అప్పలనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, పరమేశ్వరావు కిల్లంగి కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రేకుల షెడ్లు ధ్వంసం

జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు

ప్రభుత్వం మాది అనే అహంకారంతో జర్నలిస్టులపైనే దాడులు

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే తెలుగుదేశం పార్టీ నాయకులు దౌర్జన్యాలకు తెర లేపుతున్నారు. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిస్తుంటే కొంతమంది తెదేపా నాయకులు మాత్రం వారి ఆదిపత్యం అధికారం చలాయించడం కోసం అటు ప్రజలను, ఇటు అధికారులను ప్రజా సమస్యలపై ప్రశ్నించే జర్నలిస్టులపై కూడా ఇబ్బందిపెట్టే పరిస్థితి నేడు నెలకొని ఉన్నాయి. ప్రభుత్వం మాది అనే అహంకారంతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలంలోని లాగిసపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ రెవిన్యూ భూమి సర్వే 47లో 52 సెంట్లు స్థలాన్ని 2016 సంవత్సరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరిస్తూ పాడేరు మండల పరిధిలోని పలు పత్రికలు, టివి ఛానల్స్‌లో పనిచేస్తున్న అక్రిటేడేషన్ కలిగి ఉన్న 10 మంది గిరిజన విలేకరులకు ఎల్పిసిలను మంజూరు చేసి ఉన్నారు. ప్రభుత్వ అధికారులు జారీ చేసి ఉన్న ఎల్ పి సి స్థలంలో గిరిజన విలేకరులు రేకుల షెడ్లును నిర్మాణాలు చేపట్టారు. దీనిపై సదరు గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామస్తులు పాడేరు సబ్ కలెక్టర్ వారికీ గిరిజన విలేకరులు నిర్మాణాలు చేసిన స్థలంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిర్యాదు చేశారు. దీనిపై పాడేరు సబ్ కలెక్టర్ స్టేటస్ కో 2019లో నోటీసులు జారీ చేశారు. సబ్ కలెక్టర్ జారీ చేసిన స్టేటస్-కో ఉత్తర్వలను పరిశీలించి గిరిజన విలేకరులకు న్యాయం చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్‌కి గిరిజన విలేకరులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించి గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ వారి హయాంలో ఎంక్వయిరీ చేసి గిరిజన విలేకరులకు కేటాయించిన ప్రభుత్వ స్థలంలో గిరిజన విలేకరుల నిర్మాణాలకు ఎవ్వరైనా ఎటువంటి అభ్యంతరం, ఆటంకపరిచిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని 2023లో అల్లూరి జిల్లా ఎస్పీకు ఆదేశాలు జారీ చేశారు. ఆ సందర్భంలో లగిసపల్లి సర్పంచ్ అయినటువంటి లకే పార్వతమ్మ అధికారుల సమక్షంలో గిరిజన విలేకరులు నిర్మించుకుంటున్న షెడ్లలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు వంజంగి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడంతో అక్కడ పరిసర ప్రాంతాల భూములకు రేట్లు రావడంతో స్థానికులతో కలిసి లాగిసపల్లి గ్రామ సర్పంచ్ లకే పార్వతమ్మ,భర్త ఎటువంటి అధికారం లేకపోయినా సూపర్ సర్పంచ్ గా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి కూడా ఉద్యోగాన్ని కాదని గ్రామ వ్యవహారాల్లో భార్య అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొంతమంది అనుచరులతో కలసి గిరిజన విలేకరులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్ల వద్ద అక్రమంగా ప్రవేశించి, దౌర్జన్యంగా రేకుల షెడ్లను ధ్వంశం చేసి, సుమారుగా 5 లక్షలు మేరకు ఆస్తులను నష్టం చేశారు. దీనిపై 10 మంది గిరిజన విలేకరులు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీకి, పాడేరు పోలీసులకు పిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న టిడిపి పార్టీకు చెందిన లాగిసపల్లి గ్రామ సర్పంచ్, తన భర్త చేస్తున్న దౌర్జన్యలు, అన్యాయలపై తగిన చర్యలు చేపట్టాలని గిరిజన విలేకరులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే టిడిపి రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు స్పందించి పార్టీకు చెడ్డపేరు, కూటమి ప్రభుత్వానికి కలంకితం తెస్తున్న సర్పంచ్ పై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సంఘటనపై స్థానిక విలేకరులు, అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న ఏ మండలానికి ఆ మండల విలేకరులు అందరూ వారి వారి ప్రాంతాలలో గాంధీ జయంతి పురస్కరించుకొని వారి మండల పరిధిలోని ఉన్న గాంధీ విగ్రహాలకు వినతి పత్రం ఇస్తూ నిరశనాలు తెలిపారు. దీనిపై పార్టీ అధిష్టానం స్పందించి సంబంధిత సర్పంచ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే జర్నలిస్టు సంఘాలను ఐక్యం చేసుకొని భారీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని గిరిజన విలేకరుల సంక్షేమ సంఘం నాయకులు దుర్గారావు, రమణ, జోషి, రామచంద్రులు, సూర్యారావు, జనపరెడ్డి రమణ తదితరులు అన్నారు.

సత్యం, అహింస అస్త్రాలుగా ఉద్యమించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. బుధవారం స్వాతంత్ర జాతిపిత మహాత్మాగాంధీ, దేశ రెండవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ పూలమాలువేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారని, ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా వాసులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ బి పద్మావతి, ఎట, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నేత మంగరాజు ఆశయాలను నెరవేర్చాలి

విశాలాంధ్ర-ఎటపాక : సీపీఐ నేత మంగరాజు ఆశయాలను నెరవేర్చాలని సర్పంచ్ గడ్డం భద్రమ్మ ఆయన స్తూపానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో బుధవారం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమర జీవి కామ్రేడ్ కందుకూరి మంగ రాజు గారి జయంతి సందర్భంగా ఆయన స్థూపానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, అలవాల తిరుపతిరావు పాల్గొన్నారు.

ప్రమాదం అంచున బురదగెడ్డ వంతెన

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని అరకు సమీపంలో గల బురద గె డ్డ వంతెనకు పెద్ద రంధ్రం ఏర్పడి ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వంతెనపై వరద నీరు చేరడంతో వంతెనకు అనుకిఉన్న రోడ్డుకు పెద్ద రంధ్రం ఏర్పడింది. అరకు లోయకు పాడేరుకు ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అధికార యంత్రాంగం స్పందించి బురద గడ్డలో గల వంతెన మరమ్మతులు తక్షణమే చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

తేడబరికి సురేష్‌కుమార్‌కి అంబేద్కర్ నేషనల్ సేవారత్న అవార్డు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : చేయూత నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ దేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ-యూఎస్ఏ / ఇండియా ఆర్గనైజేషన్ అందించే అంబేద్కర్ నేషనల్ సేవారత్న అవార్డు డాక్టర్ వై.ఎస్.ఆర్.టి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తేడబరికి సురేష్‌కుమార్‌కి లభించింది. ఈ మేరకు బుధవారం అరకు వ్యాలీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించి అవార్డు అందజేశారు. సురేష్ కుమార్ గిరిజన ప్రాంతంలో ట్రస్ట్ ద్వారా అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రని, కోవిడ్ టైంలో గిరిజన ప్రాంతంలో అనేకమైనటువంటి గ్రామాలను సందర్శించి విశిష్టమైనటువంటి సేవా కార్యక్రమాలు జరిపారని, అలాగే అంబేద్కర్ ఒక్క ఆశయ సాధన కోసం అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఈసందర్భంగా ఆయన సేవలు కొనియాడారు. సురేష్ కుమార్ ఆయా అంశాలలో చేస్తున్న కృషికిగాను, గుర్తింపుగా ఈ అవార్డు అందజేస్తున్నట్లు చెప్పారు.

నాణ్యమైన విద్యను అందించడానికే ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం

రూ.40 కోట్లతో ఈఎంఆర్ పాఠశాలలను జార్కండ్‌లో వర్చ్యువల్‌గా ప్రారంభించిన ప్రధాని

మండల కేంద్రంలోనూ జెడ్పీ ఛైర్‌పర్సన్, కలెక్టర్ రిబ్బన్ కటింగ్

విశాలాంధ్ర-పెదబయలు : రూ. 40 కోట్ల రూపాయలతో నిర్మించిన రెండు ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాలలను దేశ ప్రధాని జార్కండ్ రాష్ట్రంలో రాంచీ నుండి గిరిజన విద్యార్థులకోసం వర్చువల్ పద్ధతిలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించారు. అదే సమయంలో పెదబయలు మండల కేంద్రం సీతగుంట పంచాయతీలో బుధవారం లకేపుట్టు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, కలెక్టర్ ఎస్.దినేష్‌కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గిరిజనులకు నాణ్యమైన విద్యను అందించటానికి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా కేంద్ర ప్రభుత్వం గిరిజన బాలబాలికల కోసం గురుకులాలతోపాటు ఏకలవ్య మోడల్ పాఠశాలలు కూడా ప్రారంభించిందని, పాడేరు డివిజన్లోని 11 మండలాల్లో కూడా మోడల్ స్కూల్స్ ప్రవేశ పెట్టి దేశ సంపద ను సృష్టిస్తున్నారాన్నారు. విద్యార్థుల చదువుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా అవసరం అన్నారు. విద్యార్థులు ప్రధానంగా మాతృభాషతోపాటు రాష్ట్ర భాష హిందీ అంతర్జాతీయ భాష అంగ్లంపై పట్టు సాదించాలని, అప్పుడే విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ. అక్టోబర్ 2 జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, స్వచ్ఛభారత్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు వాటిని వినియోగించుకునే విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అతిదులకు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పి.మాధవరావు ఎంపీటీసీ కె, బొంజుబాబు. జడ్పీ టీసీ, కె.బాంజుబాబు వైస్ ఎంపీపీ కె.రాజాబాబు, అగ్రో డైరెక్టర్ కూడా కృష్ణారావు బిజెపి రాష్ట్ర నాయకులు పొంగి రాజారావు, ఎంపిడిఓ విగ్నేష్ తహశీల్దార్ జి.రంగారావు నోడల్ ప్రిన్సిపాల్ మూర్తి ఈఎంఆర్ఎస్ ముంచింగిపుట్టు ప్రిన్సిపాల్ కేశవరావు వైఎస్ఆర్సీపీ నాయకులు గంప రాయి సూరయ్య, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి సాధనే గాంధీజీ లక్ష్యం : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : శాంతి సాధన గాంధీజీ లక్ష్యం అని ఏఐఎస్ఎఫ్ నాయకులు కొనియాడారు. గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రవి కుమార్ మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (అక్టోబరు 2, 1869- జనవరి 30, 1948) ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు అని అన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు అని అన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో చేయి లేదా చావులి అన్న గాంధీజీ నినాదం యావత్ భారతదేశం మొత్తం కూడా ఉజ్వాలైన ఉద్యమాన్ని తీసుకొని వచ్చిందన్నారు. శాంతితో ఏమైనా సాధించగలమని చాటి చెప్పిన వ్యక్తి గాంధీజీ అని అన్నారు.కావున విద్యార్థులు గాంధీజీ ఉద్యమస్ఫూర్తితో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ అవార్డు తీసుకున్న బగ్గందొరవలస సెక్రటరీ

విశాలాంధ్ర-సీతానగరం : గత 15 రోజులుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టిన బగ్గందొరవలస గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎంపిక చేశారు. బుధవారం నాడు గాంధీ జయంతి, స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు సందర్భంగా ఆయన చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలోసబ్ కలెక్టర్ అశుతోష్ మిశ్రా, జిల్లా రెవెన్యూ అధికారి కేశవ నాయుడు,జిల్లా గ్రామపంచాయతీ అధికారి రామచంద్రరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో సహకారం అందించిన సర్పంచ్, వార్డు సభ్యులులకు, గ్రామపెద్దలకు, సచివాలయం సిబ్బందికి, గ్రీన్ అంబాసిడర్లుకు సెక్రెటరీ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఎలా ఉండగా మండలంలోని అంటిపేట గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు క్లాప్ మిత్రలు సత్తి యేసోబు, కోట వెంకట రమణలకు జిల్లా కలెక్టర్ ఉత్తమ క్లాప్ మిత్రలుగా ప్రశంస పత్రాలను అందజేశారు. చెల్లంనాయుడువలస, బగ్గందొరవలస పంచాయతీకార్యదర్శులను, క్లాప్ మిత్రలను ఈఓపిఆర్డి కుమార్ వర్మ , మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

సంపూర్ణ పారిశుధ్యంపై ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శులకు అవార్డులు

విశాలాంధ్ర-సీతంపేట : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ స్వచ్ఛత హి సేవ సంపూర్ణ పాశుధ్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో బాగంగా నిత్యం గ్రామ పంచాయతీలో సంపూర్ణమైన పారిశుధ్యం, మంచినీటి సరఫరా, మంచి పరిపాలన అందించినందుకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ పార్వతీపురం, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వారి చేతులమీదుగా బెస్ట్ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకుంటున్న సీతంపేట కార్యదర్శి, బాణాల సుదర్శనరావు మరియు బెస్ట్ పంచాయతీ కార్యదర్శి, దూసి రాజశేఖర్, కుసిమి, బెస్ట్ క్లాప్ మిత్రాలు నిమ్మల రాజేంద్ర ఆరిక సుబ్బారావు అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషమని ఎంపీడీవో గీతాంజలి, ఈవోపీఆర్డి సత్యం, శుభాకాంక్షలు తెలిపారు.

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పార్వతీపురం : జాతిపిత స్వర్గీయ మహాత్మాగాంధీ , మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బుదవారంనాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర సాధనలో వారు చేసిన త్యాగాలను, సేవలను కొనియాడారు. వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి రామచంద్రరావు, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి ఎం.సావిత్రి, సూపరింటెండెంటు శ్రీరామూర్తి, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి : కలెక్టరు శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సామాజిక సేవలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు.బుధవారం స్వచ్ఛత భారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్ఎం నగర్ కాలనీలో గల పార్కు నందు శ్రమదాన కార్యక్రమంలో కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ, శాసనసభ్యులు బోనెల విజయచంద్రతో కలిసి పాల్గొన్నారు. గాంధీ మహాత్ముని జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు కిట్లను పంపిణీచేసారు. పార్కులో మొక్కలు నాటారు. ప్రతిజ్ఞ చేసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని పార్కును శుభ్రం చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గాంధీ మహాత్ముని స్ఫూర్తిగా సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.గాంధీజయంతి సందర్భంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎస్.ఎస్.ఎం. కాలనీ పార్కునందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛత హైసేవా కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబరు 17వ తేదీనుండి అక్టోబరు 2వ తేదీవరకు పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించాలని తెలిపారు. భారతదేశం ప్రపంచం లోనే అత్యధిక జనాభా కలిగిన దేశమని, పరిశుభ్రంగా ఉంచుకోకపోతే దేశం మురికికూపంగా తయారవుతుందన్నారు. పారిశుద్య నిర్వహణలో గాంధీ మహాత్ముని మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని, మన గ్రామాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ, మునిషిపల్ చైర్ పర్సన్ బోనుగౌరీశ్వరి, మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ప్రయివేటీకరణ విధానాలను అడ్డుకుందాం
- రాష్ట్ర అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక

విశాలాంధ్ర-బెలగాం : విశాఖ ఉక్కు పరిరక్షణకై కలెక్టర్ ఆఫీస్ ఎదుట అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం (2వ రోజు) రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శిబిరానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్, సింహాద్రి దుర్గారావు, ఈవి నాయుడు, సిఐటీయు కార్యదర్శి వై. మన్మధరావు, వి.ఇందిరా, జి.కృష్ణ, గొర్లి వెంకటరమణ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పుట్టినప్పటి నుండి కేంద్రప్రభుత్వం పెట్టిన పెట్టుబడి కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పటి వరకూ పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.58 వేల కోట్లు పైగా చెల్లించిందని, రాష్ట్రంలో అతి పెద్ద భారీపరిశ్రమఅని, రైతులు 20 వేల ఎకరాల భూమిలిచ్చి త్యాగంచేశారని, 32 మంది ప్రాణాల బలిదానంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశాఖ స్టీలు సాధించుకున్నారని అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రైవేటీకరణ చేయాలని టెండర్లు కూడా పూర్తి చేసిన నగర్నార్ (చత్తీస్ ఘడ్)ను ప్రైవేటీకరణ చేయడం లేదని అమిత్‌షా ప్రకటించారని, ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించిన తెలంగాణాలోని సింగరేణి కోల్ ను ప్రైవేటీకరణ చేయబోమని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించారని, మరి ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల ఎందుకు వివక్ష? ఆంధ్రప్రదేశ్ ను విడగొట్టి ప్రత్యేక హోదా లేకుండా చేసి, ఉన్న ఏకైక భారీ పరిశ్రమను విదేశీ కంపెనీలకు అమ్ముకోవడం ఏమి దేశభక్తి? కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేట్ వ్యక్తులకు కారుచౌకగా కట్టబెట్టాలనే కుట్ర వేగంగా సాగుతోందని ఆరోపించారు. దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నా ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్ కే సొంత గనులు లేవని, సొంత గనులున్న ప్రైవేట్, ప్రభుత్వ కంపెనీలు ఇనుప ఖనిజం తవ్వి తీసుకోవడానికి టన్నుకు రూ.500 మాత్రమే ఖర్చు అవుతుందని, కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఇనుప ఖనిజం టన్ను రూ.5,940/- పెట్టి మార్కెట్లో కొనాల్సి వస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపించడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు పూర్తి హామీ నిచ్చిందని, తెలుగుదేశం ప్రభుత్వం మద్దతుతోనే కేంద్ర బిజెపి ప్రభుత్వం నడుస్తోందని, టిడిపి ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉండి కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎందుకు కాపాడలేకపోతుందని, ఇప్పటికైనా టిడిపి నాయకత్వం కేంద్ర బిజెపిపై ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ను కాపాడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల మణిహారమైన విశాఖ స్టీల్ ను రక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి మూడు మాసాలైనా దిగజారుతున్న పరిస్థితిలో చావో రేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సెప్టెంబర్ 6వ తేదీన విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన రాష్ట్ర అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక ఆధ్వర్యంలో 2024 సెప్టెంబర్ 10వ తేదీన ఉదయం 11.00 గంటలకు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చాయని, అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఈ రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నకిలీ విత్తనాలతో గిరిజనులను మోసం చేసినవారిపై కేసులు పెట్టాలి

- గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలి
- ఆదివాసీ గిరిజన సంఘం, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర-మక్కువ : మండలం నంద గ్రామం లో 15 మంది గిరిజన రైతుల నకిలీ విత్తనాలతో పాడైన మొక్కజొన్న పంటను ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్ పరిశీలించారు ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ నంద గ్రామానికి చెందిన గిరిజన రైతులు మెల్లిక సొన్న, బిడ్డిక లక్ష్మణ, టాడంగి రాజుతోపాటు 15 మంది మక్కువలో ఉన్న గ్రంది గున్నరాజు, కొంచాడ శ్రీనివాస్ రావు షావుకారు ల వద్ద అడ్వెంట్ 9293 కంపెనీ మొక్క జొన్న విత్తనాలు కొనుగోలుచేసి సుమారు 30 ఎకరాల్లో నాటారని అన్నారు. విత్తనం నాటిన తరువాత ఎదుగుదల మందగించి పూర్తిగా వెన్ను రాలేదని పంట చేతికి వచ్చే సమయానికి గిడస బారిపోయి నాశనం అయ్యిందని, పశువుల ఎరువు, గోర్రిల ఎరువుతో పాటు రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడినప్పటికి పంట రాలేదని అన్నారు, విత్తనం నకిలీది కావడం వలన పూర్తిగా పంట పాడైందని మండల వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గిరిజనులను తిరిగి మీవద్ద రసీదులు వున్నాయని అడిగారన్నారు. అమాయక గిరిజనులు, చదువు లేనివారు విత్తనాలు కొనడానికి షావుకారులు వద్ద వెళితే షావుకారులు మోసం చేశారని ఎటువంటి రసీదులు ఇవ్వకుండా విత్తనాలు, ఎరువులు అమ్ముతున్నారని గిరిజనులు తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. మోసం చేసిన షావుకారులను వదిలేసి అమాయక గిజనులను రసీదులు అడగడం అంటే వ్యవసాయ అధికారులు షావుకారులకు వత్తాసు పలుకుతున్నారని అనుకోవాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి నకిలీ విత్తనాలతో గిరిజనులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, పూర్తిగా వేల రూపాయలు పెట్టుబడులు పెట్టిన తర్వాత పంట పోయిందని ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది అని, క్వింటా 2500/ రూపాయిలు అమ్ముడు పోతుందని ఆ లెక్కన ఎకరానికి 75000/ రూపాయిలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేకపోతే గిరిజనులను కదిలించి మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎదుట, షావుకారు లు ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ

సబ్ డివిజినల్ కార్యాలయాన్ని ఎస్పీ సందర్శన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి బుధవారం పార్వతీపురం సబ్-డివిజినల్ పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పెండింగ్లో వున్న కేసులు, ఎస్సీ&ఎస్టీ కేసులు దర్యాప్తు ఏవిధంగా జరుగుతున్నదని ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై ఎస్పీ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యాలయంలో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని గంజాయి, నాటుసారా అక్రమ రవాణా నియంత్రణకు సబ్ డివిజన్ పరిధిలో చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. సబ్-డివిజినల్ పరిధిలోగల శాంతి భద్రతల సమస్యల గురించి అడిగి తెలుసుకొని, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీల నిర్వహించిన సమయంలో పార్వతీపురం సబ్-డివిజినల్ అధికారి అంకిత సురాన సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గాంధీజీ 155వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : గాంధీజీనీ స్ఫూర్తిగా కొత్త సంకల్పం తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీజీ 155 జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారంనాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పూలమాలాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతజాతికి మహాత్మా గాంధీజీ గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు. సత్యం, అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ లాంటి ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించారని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాంతియుత మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేలా కృషి చేశారని ఎన్నో ఉద్యమాలకు అహింసా మార్గంలో రూపకల్పన చేసి గొప్ప మార్గదర్శకత్వం వహించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) డా., ఓ.దిలీప్ కిరణ్, ఆర్ఐ శ్రీరాములు, శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు, డి.సి.ఆర్.బి. ఎస్ఐ వి.పాపారావు, ఆర్ఎస్ఐ లు, జిల్లా ఆర్మడ్, స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్.బి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిడిఎ, సబ్ కలెక్టర్ కార్యాలయాలలో...



పార్వతీపురం : జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమాలు ఐటీడీఏ లోను పార్వతిపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి మరియు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతి మార్గంలో పోరాటం చేసి స్వాతంత్రాన్ని సాధించగా, లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధానమంత్రిగా జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నినదించి ప్రజలలో దేశభక్తిని పెంపొందించారని దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది, ఐపిడిఏ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: పట్టణంలోని గాంధీ సత్రం వద్ద

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర మహాత్ముని చిత్రపటానికి పూల మాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో శాంతియుత స్థాపనకు మహాత్ముడు చూపిన అహింసా మార్గం, సెక్యులరిజం అన్నవి ప్రతీ ఒక్కరూ ఆచరించాల్సిన మార్గాలన్నారు. ఆనంతరం గాంధీ జయంతి సందర్భంగా పేద ప్రజలు అన్నదానం, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతూరు : మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

మహాత్మా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ ఫోటోకి దండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రావడంలో మహాత్మా గాంధీ అహింస ధర్మం ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి తెలుగు యువత అధ్యక్షులు గద్దం సురేష్ కుమార్ బీసీ సెల్ అధ్యక్షులు ఆకోజ్ నూక చారి మండల ఉపాధ్యక్షులు పొదిలి రామారావు మండల కార్యదర్శి ముత్యాల శ్రీరామ్ క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు మండల సీనియర్ నాయకులు పసుపులేటి సల్మాన్ రాజు యూత్ నాయకులు శ్యామల వినోద్ కుమార్ కుంజ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం

(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేసారు. తొలుత కళాశాలలో గాంధీ చిత్రపటానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, చింతూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తర్వాత చింతూరు బస్టాండ్ పరిసరాలలో పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయోద్యమంలో గాంధీజీ పాత్ర చాలా గొప్పదని, అహింసా మార్గంలో స్వాతంత్ర్య సముపార్జనలో కీలక పాత్ర పోషించారని, భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా జీవిస్తున్నారంటే జాతిపిత మహాత్మా గాంధీ శాంతియుతంగా చేసిన పోరాటాల ఫలితమేనన్నారు. సీనియర్ అధ్యాపకులు జి.వెంకట్రావు, ఎన్.ఎస్. ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సాయికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో డా.వై పద్మ, కె.శకుంతల, జి. హారతి, ఎస్ అప్పనమ్మ, కె. శ్రీలక్ష్మి, కె.శ్రీదేవి, ఆర్. మౌనిక, బి.ప్రకాష్, బి. శ్రీనివాస్, ఎమ్. వి. వి.ఎస్ మూర్తి, బి. సంఘం నాయుడు, శీనయ్య,మంగయ్య, రంగమ్మ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల గాంధీజీ

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ బొత్తాడు గౌరీ శంకర్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు అని అన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు అని అన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి చెప్పారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో చేయి లేదా చావు అన్న గాంధీజీ నినాదం యావత్ భారతదేశం మొత్తం కూడా ఉజ్వలైన ఉద్యమాన్ని తీసుకొని వచ్చిందన్నారు. శాంతితో ఏమైనా సాధించగలమని చాటి చెప్పిన వ్యక్తి గాంధీజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కిషోర్, గుడ్ల హరిప్రసాద్ మాస్టర్, గ్రామ పెద్దలు, వర్తక సంఘం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: గెడ్డలుప్పి కూడలివద్దఉన్న కృషి స్కూల్

ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు బుదవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీవిగ్రహంకు విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక పెద్దలతో కలసి ముందుగా విగ్రహంవద్ద పాలాభిషేకం చేసి, నివాళులర్పించారు. జాతిపిత గాంధీజీ అహింసా మార్గం, సహాయనిరాకరణ, గాంధీజీ ఉద్యమాలను, చరిత్ర గుర్చి కృషి పాఠశాల కరెస్పాండెంటు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ద్వారపురెడ్డి లక్ష్మి, ఉపాధ్యాయులు అప్పల నాయుడు, ప్రమీల, పాండవులు, గౌరీశ్వరి,హేమలత, నవ్యలు పాల్గొన్నారు. విద్యార్థులు గాంధీజీ చిత్రపటాలను పట్టుకొని ఆయన చేసిన సేవలను కొనియాడి ఆయనకు ఘననివాళులు అర్పించారు.

కొమరాడ : మండలంలో కోటిఫాం విక్రంపురం దేవి కోన

కొమరాడ కంభవలస స్థానిక పలు పంచాయతీలు సర్పంచ్ ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుక నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల చేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారని ఆయన చేసిన త్యాగాలే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని అప్పట్లో స్వాతంత్రం కోసం బ్రిటీష్ వారిని భారతదేశం విడిచి వెళ్లే వరకు అతను ఎన్నో పోరాటాలు చేశారని ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీని గాంధీ జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఇప్పుడు ఉన్న విద్యార్థులకు మహాత్మా గాంధీ గురించి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజా ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపాము సర్పంచ్ సుంకరి సుగుణ విక్రాంపురం ఎంపీటీసీ సభ్యులు దేవకోటి వెంకట నాయుడు కంభవలస సర్పంచ్ అంబటి వెంకటలక్ష్మి దేవకొన సర్పంచ్ శ్రీరామ్ విజయ మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కలింగే మల్లిబాబు నంగిరెడ్డి మధుసూదన్‌రావు పంచాయతీ కార్యదర్శి హేమ టెక్నికల్ అసిస్టెంట్ దాలినాయుడు ఫీల్డ్ అసిస్టెంట్ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెలగాం : యుటిఎఫ్ సీతానగరం మండల శాఖ గాంధీ

జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ నాయకులు మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎస్. మురళీమోహన్ మహాత్ముని ఆశయ సాధనే ఆయనకు ఘన నివాళి అని మహాత్ముని ప్రేరణతోనే ఉపాధ్యాయ సమస్యలపై సత్యాగ్రహ దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షులు తోట రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై గాందేయ మార్గంలో పోరాడి సమస్యలను పరిష్కరించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాగాన విజయ్, రాష్ట్ర కార్యదర్శి జక్కు రామినాయుడు రాష్ట్ర కౌన్సిలర్ గొట్టాపు ప్రభాకరరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భోగి రవికుమార్ జిల్లా కార్యదర్శి రామినాయుడు, సీతానగరం మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, మండలశాఖ గౌరవాధ్యక్షులు టి.మధుసూదన రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. గోవిందరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు మండల కార్యవర్గ సభ్యులు బి.ఆదినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగవరం : సత్యాగ్రహమే ఆయుధంగా అహింస

మార్గంగా పోరాడి కోట్లాది ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను సాధించిన మహాత్మాగాంధీ అడుగు జాడల్లోనే ప్రతి ఒక్కరూ నడవాలని సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ పరిపాలనాధి కారి సిద్దేశ్వరరావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం, సిబ్బంది పాల్గొన్నారు.

దుంబ్రిగూడ: మండలంలోని పోతంగి సచివాలయంలో జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి విజయ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ శాఖ ద్వారా చేపట్టే పనులపై చర్చించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులలో భూగర్భ జలాల సంరక్షణ కొరకు చెరువుల తవ్వకాలు, నీటి నిలువ కందకాలు, సో పి ట్స్ వంటి పనులపై ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎన్ఆర్ఈజీఎస్ శాఖ ఈసీ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, సూపర్ ఎంపీటీసీ ఏం.సింహాద్రి, సర్పంచ్ వి. వెంకటరావు, వార్డ్ మెంబర్ లక్ష్మణరావు పోతంగి పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్లు

ఎస్. శాంత కుమారి, టీ డాలిమ్మ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల

కేంద్రం రేఖపల్లి పంచాయతీరేఖ పల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఎస్ డబ్ల్యు పి సి. కర్మాగారం వద్ద ముందు గాంధీజీ చిత్రం పటానికి జెడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి సర్పంచ్ పూనం సరోజిని సిపిఎం జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ సెక్రటరీ శివప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలు భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీజీ అని స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలని సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి. మనం కూడా ఆమార్గంలో నడవాలని యువత యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడా ఆసక్తి చూపాలని విద్యార్థులుచెడు మార్గంలో పోకుండా గాంధీజీ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు వాళ్ల సేవలను మరవలేవని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రకాష్‌రావు, చంద్రశేఖర్, కార్యకర్తలు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మక్కువ : మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో

గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు మండల జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా రిషి వర్ధన్ మాట్లాడుతూ మనం సాధించాల్సింది ఏదైనా సరే శాంతియుతంగానే ప్రయత్నం చేయాలి తప్ప ఎప్పుడూ కూడా అహంకారం, ఆవేశం చూపించకూడదని నేర్పించిన మహా యోధుడు మన గాంధీజీ. అలాంటి కలలు కన్న స్వరాజ్యం గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనుమరుగైందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం న్యాయ నిబద్ధతతో సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుగుణేశ్వరరావు. బీసీ సెల్ కోఆర్డినేటర్ బోను పాపారావు. ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ బంగార్రాజు. సీనియర్ నాయకులు సాలాపు జగదీష్, సాయి, వినోద్. రహీమ్ తదితర కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీతంపేట : ఐటిడిఎలో గాంధీ జయంతి వేడుకలను

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయరాణి, డిప్యూటీ డీఈవో నారాయుడు, సీఎంవో చిరంజీవులు, జీసీడీవో రాములమ్మ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు గ్రామంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ జాతి పిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత గాంధీజీ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను.

స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలి. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అని అన్నారు. గాంధీ జయంతి రోజున గత ప్రభుత్వం చేపట్టిన చెత్త పన్ను విధానం నీ రద్దు చేస్తున్నట్టు తెలుగు దేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన మరో హామి శుభసూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మండల అధ్యక్షులు ఆంటీపర్తి బుజ్జి బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, హుకుంపేట మండల జనసేనా అధ్యక్షుడు కోటేశ్వరరావు పడాల్ కొత్తూరు సర్పంచ్ సీతయ్య వైస్ సర్పంచ్ నరేంద్ర పార్లమెంట్ కార్యదర్శి సుందరారావు క్లస్టర్ ఇంచార్జీ జోగులు యూనిట్ ఇంచార్జీలు లక్ష్మణ్, హరి టీడీపీ నాయకులు వీరమల్ల శివ, అప్పలస్వామి, తిరుపతి సన్నీ బాబు గన్నారావు నాగేశ్వరావు మహేష్ రవి దేముడు భీమ రాజు జగన్ శ్యామ్ సునీత లక్ష్మి రవీంద్ర ప్రసాద్ శాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జి కె వీధి : గూడెం కొత్త వీధి మండలం జర్రెల పంచాయితీ

కార్యాలయంలో లో అక్టోబర్ 2 వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ , కూటమి నాయకులు, జనసేన పార్టీ మండల కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి, సచివాలయం సిబ్బంది, గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళిర్పించడం జరిగింది . జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలు సేవలు దేశానికి ఆదర్శమని ఆయన వివరించారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలకు గుర్తింపుగా పంచాయతీ పరిధి గ్రామాలలో స్వచ్ఛతహి సేవ అనే కార్యక్రమం రేపటి నుంచి ప్రతి గ్రామంలో పలు రకాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పంచాయతీ పరిధి సమస్యలు ఆరోగ్యం, విద్య కోసం ప్రస్తావిస్తు గాంధీ జయంతి నాడు పంచాయతీ పరిధిలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు ,ఎంపీటీసీ లోవ కుమారి, మత్యరాజు, రాజబాబు, రామచంద్రరావు, కొండబాబు, మల్లికార్జునరావు, సీనియర్ నాయకులు ఆడప విష్ణుమూర్తి ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాం : సరస్వతి విద్యా నికేతన్ ఆధ్వర్యంలో స్థానిక

సామాజిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలంకరణ చేసి ఆయన జీవిత ఆశయాలు సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అనంతరం రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.డాక్టర్ ఆశలత, డాక్టర్ సుకృత, వైద్య, సిబ్బంది, కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీరామ మూర్తి నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయా లలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమణమ్మ సిబ్బంది గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి పద్మావతి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

వై.రామవరం: మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళలర్పించారు. కార్మిక వర్గానికి చెందిన పైనం ప్రసాద్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పంచా యితీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల, పంచాయతీ కార్యదర్శులు సేవలు అమోఘం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం:ప్రజలకు సేవలం దించడంలో, ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమోఘమని, వారితోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సేవలు కూడా అభినందనీయమనిజిల్లా కలెక్టరు ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ దివస్ సంధర్భంగా బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా గ్రామపంచాయతీ శాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముందుగా గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో చక్కని పనితీరు కనబరిచిన పంచాయతీల కార్యదర్శులను, గ్రీన్ అంబాసిడర్ లను అభినందిస్తూ సన్మానాలు,ధృవపత్రాలు అందజేసారు. జిల్లాలోని 15 మండలాల పరిధిలో 15 చెత్త సంపద కేంద్రాలను, 15 పంచాయతీలను (స్వచ్ఛభారత్ హి సేవా కార్యక్రమాలలో), 30 మంది క్లాప మిత్రులకు ఉత్తమఅవార్డులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సంధర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకోవాలని, గాంధీ మహాత్ముడు తెలియజేసినట్లుగా పల్లెలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలు తమ ఇంటితో పాటు, పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలోభాగంగా సెప్టెంబరు 17నుండి జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం నిర్వహణలో జిల్లా రాష్ట్రంలో 4వస్థానం పొందిందన్నారు. కార్యక్రమం విజయవంతం చేయటంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసారు. పారిశు ధ్యకార్యక్రమాలలో భాగంగా ఊరు బాగుండాలని, ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని అంకిత భావంతో పనిచేసిన కార్మికులు, గ్రీన్ అంబాసిడర్‌లు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పారిశుధ్యకార్మికులకు, గ్రీన్ అంబాసిడర్‌ల ఆరోగ్యం బాగుండాలని వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇంటినుండి అందించే చెత్తను తడి,పొడి చెత్తగా విడదీసి ఇవ్వాలని, తడి చెత్తతో వర్మికంపోస్టు తయారీకి, పొడి చెత్తను తిరిగి వినియోగించుకొను వస్తువులు తయారీకి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చెత్త సంపద కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఒక సంపద సృష్టి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ

కార్యక్రమంలో భాగస్వాములైన సర్పంచ్ లు, పారిశు ధ్య సిబ్బంది అందరి సహకారంతో విజయవంతంచేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. జిల్లా గ్రామపంచాయతీ అధికారి మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో 451 పంచాయతీలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3900 పైగా పారిశుధ్య, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 144 చెత్తసంపద కేంద్రాలు బుదవారంనుండి పూర్తిస్థాయిలో వినియోగంలోనికి వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, గ్రామ సెక్రటరీలు, గ్రీన్ అంబాసిడరులు పాల్గొన్నారు.

ఉత్తమ చెత్త సంపద కేంద్ర అవార్డును అందుకున్న చెల్లంనాయుడువలస

విశాలాంధ్ర-పార్వతీపురం : సీతానగరం మండలంలోని చెల్లంనాయుడువలస గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్న చెత్త సంపదకేంద్రంను ఉత్తమకేంద్రముగా జిల్లా కలెక్టర్ ఎంపిక చేయడంతో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతులమీదుగా గ్రామపంచాయతీ కార్యదర్శి పీటర్ పాల్‌కు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలోసబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, జిల్లా రెవెన్యూ అధికారి కేశవ నాయుడు, జిల్లా గ్రామపంచాయతీ అధికారి రామచంద్రరావు, అధికారులు పాల్గొన్నారు. అవార్డు రావడానికి కారణమైన సర్పంచ్ వాకాడ పారమ్మ, పారినాయుడు, వార్డు మెంబర్లకు గ్రామ పెద్దలకు గ్రీన్ అంబాసిడర్‌కు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: హిందూ ధర్మాన్ని కాపాడాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను మన్నించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర జన సైనికులు ర్యాలీ చేపట్టారు. మన ధర్మాన్ని మనం కాపాడాలి అలాగే అన్ని మతస్తుల ను గౌరవించాల్సిన బాధ్యత ఉందని , వారి మనోభావాలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఆంధ్రపై ఉందనిఎమ్మెల్యే అన్నారు.గతంలో లడ్డులో కల్తీ జరిగిందని, అప్పట్లో జరిగిన కొన్ని తప్పిదాలు సరైంది కాదన్నారు.అందుకోసం జనసైనికులు ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ర్యాలీ చేపట్టారని వారికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

చీపురుపట్టి తుడిచిన మండల టిడిపి అధ్యక్షుడు సత్యంనాయుడు

విశాలాంధ్ర-సీతానగరం:మండలంలోని రామవరం గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల టిడిపి అధ్యక్షుడు పెంట సత్యం నాయుడు చీపురుపట్టి తుడిచే కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులను తుడవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాలు, సూచనలు మేరకు అన్నిగ్రామాల్లో బుధవారం నాడు గాంధీ జయంతి కార్యక్రమాలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు గాంధీ జయంతినాడు చేపట్టడం జరిగిందని అధ్యక్ష కార్యదర్శులు సత్యంనాయుడు ,వేణుగోపాలనాయుడు లు తెలిపారు.దీంతో పాటు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు కూడా 15 రోజులుగా అన్ని పంచాయతీల్లో నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు, సూచనలు మేరకు అన్ని గ్రామాలను పరిశుభ్రముగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను కూడా పునరుద్ధరించి వాటిద్వారా పరిసరాల పరిశుభ్రత జరుగుతుందన్నారు.

తేదేపా సోషల్ మీడియాకు ప్రశంసాపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గం లో సోషల్ మీడియా లో మన టీడీపీ యాప్ లో అత్యున్నత స్థానం లో నిలిచిన అయిదు గురు చాంపియన్ లకు నారా లోకేష్ గుర్తించి ఇచ్చిన ప్రశంసా పత్రాన్ని కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి చేతులమీదుగా అందచేయడం జరిగింది. ఈ ప్రశంసా పత్రాలను సుకేష్ చంద్ర పండా(కురుపాం),ముంజి హరీష్(కొమరాడ),అధికారి సంతోషి కుమారి(కొమరాడ), మరదాన రామారావు(గరుగుబిల్లి), పట్లాసింగి అనిల్ (గుమ్మలక్ష్మీపురం) అందజేశారు...ఇక ముందు కూడా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సోషల్ మీడియా ద్వారా తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. మాజీఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

'జట్టు' ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆలోచనలు కూడా మంచిగా ఉంటాయనే గాంధీజీ సిద్ధాంతాలను జట్టు ఫౌండేషను ఆచరణలో చూపిస్తున్నదని కలెక్టరు ఏ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానికంగాగల జట్టు ఆశ్రమంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని నూరు శాతం జట్టు ఫౌండేషను అమలు చేస్తున్నదని, వారు అనుసరిస్తున్న వేస్ట్ మేనేజ్మెంటు కార్యక్రమం చాలా బాగుందని తెలిపారు. జట్టు ఆశ్రమం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రజలలో మార్పు తీసుకువచ్చుటకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతపరచాలని తెలిపారు.జట్టు ఆశ్రమం నిర్వాహకులు వారు చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రతపై జట్టు ఫౌండేషను ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, నృత్య రూపకాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వచ్ఛసుందర పార్వతీపురం లక్ష్యంగా తమ ఆశ్రమం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్టు ఆశ్రమం వ్యవస్థాపకులు వెనిగొండ్ల పద్మజమ్మ, నాబార్డు డిడిఎం దిలీప్, డి.పారినాయుడు, సిహెచ్ పారునాయుడు, ఎ. కైలాసరావు, ఎ. ఈశ్వరరావు, ఎస్. హేమంత్, పవన్,యశ్వంత్, హరి పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు, ఏకీకృత సర్వీసు రూల్స్ సాధనే గాదె లక్ష్యం : పిఆర్ టీయు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం బెలగాంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం పిఆర్టీయు ప్రాంతీయ సమావేశం పార్వతీపురం మన్యం జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షులు భోగి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి కాగాన విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో గాదె శ్రీనివాసుల నాయుడును గెలిపిస్తే సిపిఎస్ విధానం రద్దు మరియు ఏకీకృత సర్వీసు రూల్స్ సాధనే లక్ష్యంగా పని చేస్తారని, ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై ప్రాతినిధ్యం చేసి పరిష్కారం చూపుతారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి జక్కు రామినాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ గొట్టాపు ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి గుల్ల రామినాయుడు మాట్లాడుతూ అన్ని మేనేజ్మెంట్లు, కాలేజీలు, యూనివర్సిటీలు, ఐటి ఐ లు పాలిటెక్నికలు లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధ్యాపకుల సమస్యలపై పూర్తి అవగాహన గల వ్యక్తి గాదె శ్రీనివాసుల నాయుడు అని అన్నారు. పార్వతీపురం, పార్వతీపురం అర్బన్, గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస, సీతానగరం, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, మండలాల నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. గాదెను గెలిపించుకోవడంలో మా వంతు కృషి చేస్తామని లక్ష్మనాయుడు, నారాయణస్వామి, రామారావునాయుడు, రవికుమార్, గౌరీ శంకర్రావు, శ్రీనివాసరావు, హరికృష్ణ, శంకరరావు, సూర్యనారాయణ, రామినాయుడు అన్నారు.

ఈనెల 5న మహిళా రక్షణ చట్టాలపై సదస్సు : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు: గాంధీ జయంతి సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి మంత్రి సంధ్యారాణి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శాంతియుత మార్గంలో పోరాటం చేసి బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడు గాంధీజీ అని కొనియాడారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరని,ఎవరికి వారే వాటిని కాపాడుకోవాలని గాంధీజీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకం అన్నారు. గాంధీజీ కలలుకన్న స్వరాజ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో కనిపిస్తుందన్నారు.ప్రభుత్వం మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలుచేస్తుందన్నారు. మహిళలు, చిన్నారులపై అక్కడక్కడ అఘాయిత్యాలు జరగడం దురదృష్టకరమన్నారు. అటువంటి వారికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళ రక్షణ చట్టాలపై అవగాహన సదస్సును అక్టోబర్ 5వ తేదీన సాలూరులో స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఉమ్మడి విజయనగరం జిల్లా సమావేశం సాలూరులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖలలో మహిళా అధికారులు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

విశాలాంధ్ర-గంగవరం : స్వచ్ఛత హి సేవ ప్రత్యేక పారిశుధ్య పనుల్లో భాగంగా మండల కేంద్రమైన గంగవరం లో మెయిన్ రోడ్డు, సంత మార్కెట్ వీధి, పాత పోలీసు స్టేషన్ దగ్గర ఉన్న చెత్త కుప్పలును నిన్న,ఈరోజు తొలగించడం పంచాయతీ కార్యదర్శి కృష్ణ స్వామి తెలిపారు. వీధులలోనూ, రోడ్డుకు ఇరువైపులా చెత్తను పారవేరాదని గ్రామస్తులకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు.

విలేకరులు నిర్మించుకున్న రేకుల షెడ్లను ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : అల్లూరి జిల్లా పాడేరు మండలం లగిసపల్లి గ్రామ సమీపంలో గిరిజన విలేకరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్లను ధ్వంసం చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి నిరసనగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ముంచంగిపుట్టు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ 2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ అధికారులు పాడేరు గిరిజన విలేకరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 మందికి పాడేరు మండలం లగిసపల్లి గ్రామ సమీపంలో మూడు సెంట్లు చొప్పున స్థలం ప్రభుత్వం కేటాయించిందని, ఆ స్థలాలలో చిన్నపాటి రేకుల షెడ్లను నిర్మించుకొని ఉన్నారని, వాటిపై స్థానిక సర్పంచ్ ప్రోద్భలంతో ఎనిమిది మంది అనుచరులతో గిరిజన విలేకరులు నిర్మించుకున్న రేకుల షెడ్లను ధ్వంసం చేయడం దారుణం అని అన్నారు. ధ్వంసం చేయడమే కాకుండా సుమారు 5 లక్షల విలువచేసే సామాగ్రిని అపహరించుకు పోయారని అన్నారు. గిరిజన విలేకరుల గృహాలు నేలమట్టం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ కు ముంచంగిపుట్టు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఎస్ సురేష్, కాంతారు మోహన్, పి విజయ వెంకట్, బి ప్రసాద్, బి శ్రీనివాసరావు కె .మోహన్ ఆర్ నాగభూషణ్, ఎస్ శంకర్రావు, కే అనిల్ కుమార్ కె.ఈశ్వరరావు, కె.రాంబాబు, జి కోటేశ్వరరావు, పీ పులిరాజు పి భాస్కరరావు, ఎస్ ఆనందరావు, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

100% గిరిజనులు చదువుకునే స్థాయికి రావాలి

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

ఏకలవ్య పాఠశాలలను వర్చ్యువల్ పద్ధతిలో ప్రారంభించిన ప్రధాని

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోగల నక్కలపుట్టులో రూ.40 కోట్లతో 15ఎకరాల్లో నిర్మించనున్న ఏకలవ్య పాఠశాలలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో బుధవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం అధికారులతో కలిసి ప్రారంభించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరగడం లేదన్నా రు.10వ తరగతి విద్యార్థులు కూడా తెలుగును సరిగ్గా చదవలేని పరిస్థితి ఉందంటే ఒకసారి అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాలలు నిర్మిస్తున్నా ఆస్థాయిలో విద్యాబోధన జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు నిత్యం పాఠశాలకు వచ్చి విద్యార్థులు చదువుతున్న తీరుని పరిశీలించి లోపాలను సరిదిద్దేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి ఈ పాఠశాలను ప్రారంభించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో 100% గిరిజనులు చదువుకునే స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజుబాబు, మాజీ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ప్రస్తుత ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ఉజ్వల్, ఎంఈఓ చెల్లయ్య, సర్పంచులు వెంకటపూర్ణిమ, శశిభూషణ్, వెంకటరమణరాజు, ఎంపీటీసీ కొమ్మ రమా, టిడిపి నాయకులు శెట్టి లక్ష్మణుడు, తులసిరావు, సుబ్బారావు, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

కోరన్న-మంగన్న వర్ధంతి సభను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్

విశాలాంధ్ర-కురుపాం : శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరులు కోరన్న-మంగన్నల 58వ వర్ధంతి సభ, స్తూపం ఆవిష్కరణ కార్యక్రమమునకు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ పిలుపునిచ్చారు. మొండింఖల్ గ్రామములో తొలి అమరవీరుల స్తూపం వద్ద పార్టీ నాయకులు తో కలిసి వర్ధంతి సభ కరపత్రం విడుదల చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్యంలో మన గిరిజనులపై తీవ్రమైన అణిచివేత, ఆర్థిక దోపిడి, అధిక పీడన భూస్వాములు చేస్తున్న దాడులు అరికట్టాలని, పాలేర్ల వ్యవస్థ రద్దు, దోపిడీ, వెట్టి చాకరి నుండి విముక్తి, అటవీ హక్కులన్నీ గిరిజనులకే చెందాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకత్వంలో జరిగిన పోరాటంలో తొలి అమరవీరులు కోరన్న-మంగన్నల బలిదానాముతో ప్రారంభమయి చారిత్రాత్మకమైన శ్రీకాకుళం గిరిజన రైతంగ సాయుధ పోరాటంగా చరిత్రలో నిలిచింది, గిరిజన హక్కుల సాధనకై ఎందరో విప్లవ వీరుల ఎన్నో ప్రాణాల బలిదానాలతో, జైలు జీవితాలతో పార్వతీపురం కుట్ర కేసుగా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించింది, గిరిజన హక్కులు సాధించిపెట్టిన పోరాటానికి ప్రేరణకల్పించిన తొలి అమరవీరులు కోరన్న - మంగన్నలని అన్నారు. అడవిలో సహజంగా లభించు అటవీ సంపద, అటవీ ఉత్పత్తులను వ్యాపారస్తులు, బూస్వాములు, అటవీ అధికారులు కలిసి మూకుమ్మడుగా అమాయకులైన గిరిజనులపై దౌర్జన్యం చేసి, తీవ్రమైన అణిచివేత విధించేవారు. పండించిన పంటను, సేకరించిన ఉత్పత్తులను, ఇంటి ముందు పెంచిన కోడి, దూడలను బలవంతంగా దోచుకొని, గిరిజనులను అర్ధాకలితో మాడ్చే తరుణంలో గ్రామ కమిటీల పేరుతో అటవీ హక్కులన్నీ గిరిజనులకే చెందాలని ఉద్యమం ప్రారంభమైంది. 1967లో అక్టోబర్ 31 న గిరిజనులపై దౌర్జన్యాలు ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పి. లేవిడి సెంటర్ నుండి మొండింఖల్ బహిరంగ సభ కు ర్యాలీగా బయులుదేరుతున్న గిరిజనులపై బూస్వామ్య గుండాలు ఆకస్మాత్తుగా దాడిచేసి దొరికిన ప్రతీ గిరిజనడ్ని కొట్టడం, బూస్వాముల గుండాలు మాటువేసి కాల్పులు జరపగా, కాల్పుల్లో యువకుడైనా మంగన్న బలైనాడు, ప్రాణాలు కాపాడుకోడానికి పరిగెత్తుతున్న కోరన్న తలపై పెద్ద బండారాయితో కొట్టి దారుణముగా చంపారు, కోరన్న -మంగన్న బలిదానము వార్త దావాణంలా గిరిజన ప్రాంతమంతా ప్రాకి శ్రీకాకుళం గిరిజన రైతంగ పోరాటానికి ఉత్ప్రేరకం అయ్యిందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, సీపీఐ జిల్లా పార్టీ ఇంచార్జి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొంటున్నారన్నారు. మాస్టార్లైన వెంపటాపు సత్యం, ఆదిబట్ల కైలాసము, మరెందరో విప్లవ వీరుల ప్రాణాలు త్యాగాలు చేశారు, 380 అమాయక గిరిజనులను ఉద్యమం నడుపుతున్నారనే నెపంతో చేతులు వెనక్కి కట్టి కొండల మీదికి తీసుకెళ్లి కాల్చారు, 448 ఉద్యమ కారులుగా జైలులో ఏళ్ల తరబడి ముగ్గారు, ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని గిరిజనుల హక్కులన్నీ సాధించి పెట్టారు, ఫలితంగా గిరిజన యువతకు ఉద్యోగాలు, భూములన్నీ పంచబడ్డాయి,అటవీ హక్కులు సాధించబడ్డాయి, జీసీసీలు, ఐటీడిఏలు ఏర్పడ్డయి. ఎన్నో పోరాటాలతో, ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులు నేడు మరలా హక్కులు హరించే విధానాలు వస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన ప్రజానీకం అనేక సమస్యలతో సతమతమవుతున్నారు, విషజ్వరాలతో, పౌష్టికాహార లోపంతో, పారిశుధ్య లోపము, మంచి నీటి సౌలభ్యం లేక అనేక బాధలను గిరిజన ప్రజానీకం ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య జిల్లా సమితి సభ్యులు మండంగి సింగన్న, పత్రిక మోహనరావు, పువ్వల ప్రసాద్, బిడ్డిక రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోందిలో ప్రకృతి సేద్య స్టాల్

సహాయ సంచాలకులు మధుసూదన్ రావు

విశాలాంధ్ర-పాచిపెంట : గిరిజన రైతులు పూర్తిస్థాయి ప్రకృతి సేద్యాన్ని ఆచరించాలని ఎలాంటి రసాయనాలు లేని చిరుధాన్యాలకు మంచి గిరాకీ ఉందని సాలూరు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూదన్ రావు అన్నారు ప్రభుత్వం ప్రకృతి సేద్య పద్ధతుల్లో పండించిన పంటల ఉత్పత్తులకు ఆన్లైన్ లో మార్కెటింగ్ సదుపాయాలను కూడా కల్పిస్తుందని వ్యవ సాయ సంచాలకులు మధుసూదన్ రావు అన్నారు బొర్ర మామిడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ నవధాన్యాలు కషాయాలు బీజామృతాలు జీవామృతాలు పసుపు పళ్ళాలు వంటి ప్రకృతి సేద్య స్టాల్ ను పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మొట్టమొదటిసారిగా రైతులు కోసమే ఏర్పాటు చేశారని వాటి గురించి తెలుసుకొని ఆచరించినట్లయితే ఎలాంటి ఖర్చు లేకుండా దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు అనంతరం చెత్త నుండి సంపద సృష్టి కేంద్రం గురించి వివరిస్తూ పంటల వ్యర్థాలను తగులు పెట్టకుండా నాడేప్ కంపోస్ట్ పిట్లలో వేసుకుని నాణ్యమైన ఎరువులు తయారు చేసుకుని పొలాలకు వేసుకున్నట్లయితే నేలలో జీవ వైవిధ్యం పెరుగుతుందని హ్యూమస్ పెరిగి నేలల సారవంతం అయ్యి స్థిరమైన దిగుబడులు వస్తాయని తెలిపారు అనంతరం మొక్కజొన్న అలసందలు చిక్కుడు పంటలతో కూడిన అంతర పంటలను పరిశీలించి బహుళ పంటల విధానంలో మిత్ర పురుగుల సంఖ్య పెరిగి పురుగులు తెగుళ్ల ఉధృతి తగ్గుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి ప్రకృతి సేద్య ప్రతినిధులు సురేష్ తిరుపతి నాయుడు విజయ్ సూర్యారావు రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ మద్యం దుకాణాల ఏర్పాట్లు ఏఈఎస్ జీవన్ కిషోర్ పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : సీతానగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పార్వతీపురం మన్యం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జీవన్ కిషోర్ బుధవారం పరిశీలించారు. ఈనెల ఒకటి నుండి తొమ్మిది వరకు కొత్తగా ఏర్పాటు చేయనున్న మద్యం షాపులకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనదన్నారు. దీనికి సంబంధించి అన్ని అంశాలను ఇప్పటికే జిల్లా కలెక్టర్ పత్రికల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, కురుపాం, సాలూరు, సీతానగరం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గల 52 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. గీత కార్మికులకు సంబంధించి కేటాయించిన షాపుల దరఖాస్తులను తర్వాత స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ ఐదు సర్కిల్ స్టేషన్ల పరిధిలో దరఖాస్తులు స్వీకరణ అనంతరం ఈనెల 11న జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా కేంద్రంలో 52 షాపులకు సంబంధించి లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కోషాపుకు మూడు దరఖాస్తులను ఎంపిక చేయడం జరుగుతుందని, మొదటిగా ఎంపికైన వారు అంగీకారం తెలపన పక్షంలో రెండవ వానికి, అతను అంగీకారం తెలియజేయకపోతే మూడో వ్యక్తికి కేటాయిస్తామన్నారు. ఈనెల 9 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. ఇన్స్పెక్టర్ డి.పద్మావతి ఇంతవరకు చేసిన ఏర్పాట్లను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ రాజశేఖర్ పట్నాయక్, హెడ్ కానిస్టేబుల్ అప్పలరాజు, సిబ్బంది జనార్ధనరావు, శ్రీవాణి, డ్రైవర్ అనిల్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ సర్కిల్ స్టేషన్లో సిఐ నుండి కానిస్టేబుల్ వరకు అందరికీ బదిలీ జరగడం గమనార్హం.

ఘనంగా ముగిసిన పోషకాహార మాసోత్సవం

- ఆరోగ్యవంతమైన ప్రజానీకం ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యం
- స్త్రీశిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి

విశాలాంధ్ర-చింతపల్లి : ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వడం ద్వారానే సమసమాజ నిర్మాణం సాకారం అవుతుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి చిన్మయి దేవి అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 30వ తారీఖు వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిర్వహించిన పోషకాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం చింతపల్లి లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ జీవి రమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్జేడి చిన్మయిదేవి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం స్థాపించబడాలంటే గర్భస్థ సమయం నుంచే పౌష్టికాహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. మన్య ప్రాంతంలో రసాయన ఎరువులు వాడకుండా, ప్రకృతి సహజ సిద్ధంగా లభించే సేంద్రియ ఆహార పదార్థాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. అటువంటి వాటి ద్వారా ఎన్నో పోషక విలువలు లభిస్తాయన్నారు. కూరగాయలు, ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా అనేక రుగ్మతలకు దూరంగా ఉండవచ్చన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు పోషకాహార ప్రాముఖ్యతను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు కిశోర బాలికలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వివరించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. స్థానిక సర్పంచ్ పుష్పలత, ఎంపీడీవో ఆశాజ్యోతి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపి నాయక శారద, ఎంపీటీసీ సభ్యురాళ్లు దాసరి ధారాలక్ష్మి చింతాడ జయలక్ష్మి, కొయ్యూరు సిడిపిఓ విజయ్ కుమారి, స్థానిక ఏసి డి పి ఓ రామలక్ష్మి, సూపర్వైజర్లు సత్యవతి, అప్పల నరస, గౌరీ, గౌహరున్నీషా, విజయ కుమారి, ఐసిడిఎస్ సిబ్బంది, అధిక సంఖ్యలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసేవారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం

మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పించిన ఏఐసీసీ మెంబర్ రాకేష్ రెడ్డి

విశాలాంధ్ర-చింతపల్లి :కష్టపడి పని చేసే నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఏఐసీసీ సభ్యుడు పి రాకేశ్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ల ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకుని ఆ పార్టీ అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షుడు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాకేష్ రెడ్డి అధిక సంఖ్యలో విచ్చేసిన పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక హనుమాన్ జంక్షన్ నుండి పాత బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. దీన్ని మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులంతా మరింత కృషి చేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. శ్రమించే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత న్యాయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా అధ్యక్షులు సరగడ రమేష్, గాజువాక కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట రమనా రావు, విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉరుకుటు అచ్చిబాబు, రాష్ట్ర కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి దానబోయిన అప్పలనాయుడు, జీ కే వీధి మండల అధ్యక్షులు కిలో చిరంజీవి, సమరెడ్డి బాలకృష్ణ, నోగిలి చంద్రకళ , ధరణి, కూడా బాలకృష్ణ, చల్లంగి సూర్యనారాయణ, వంతల చిట్టిబాబు, డప్పొడి కల్యాణ్, అప్పలరాజు, మొటడం బాలరాజు, మర్రి గురుమూర్తి , పాంగి శ్రీను బాబు, గుంట రాజు, మర్రి వెంకట్ కొర్ర లక్ష్మణ్, గెమ్మెలి సింహాద్రి, వంతల సత్యనారాయణ, వంతాల రవి, గెమ్మెలి బాలు, మర్రి రాంబాబు, మర్రి సత్యనారాయణ, పాంగి చిన్నారావు గెమ్మెలి కృష్ణ, మర్రి అప్పారావు, కొర్ర చిన్నారావు, వంతల అచ్చిబాబు, కొర్ర మోహన్, కొర్ర మోజీష్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా అభివృద్ధి పనులు గుర్తింపు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం, తుంబకొండ గ్రామపంచాయతీ పరిధిలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే గ్రామ సభ నిర్వచించడం ద్వారా అభివృద్ధి పనులు గుర్తించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సదస్సు లో పాల్గొన్న వారు సర్పంచ్, ఉప సర్పంచ్ అలాగే కూటమి నాయకులు,జనసేన పార్టీ, ఎన్డీఏ కూటమి,సీతంపేట మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, మహిళా పోలీస్, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, ఇంజనీర్ అసిస్టెంట్ , గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి మృతిపై విచారణ జరిపించాలి

కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-కొమరాడ : సిపిఎం గిరిజన సంఘం నాయకులు డిమాండ్ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థిని బుధవారం సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు కొల్లు సాంబమూర్తి గిరిజన సంఘం నాయకులు పల్లి సురేష్ ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ కొమరాడ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) బాలికల విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని కద్రక శారద మృతి చెందారు.ఆ విద్యార్థిని మృతి పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థి మృతిచెందిన కుటుంబా నికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అధికారులకు విద్యార్థి తల్లిదండ్రులకు అన్ని విధాలుగా ఆదుకోవాలంటూ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్యేకు సర్పంచ్ వినతి

విశాలాంధ్ర - దేవీపట్నం : పోలవరం నిర్వాసితుల సమస్యలపై రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవికి దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజా మంజ్ఞ వినతి పత్రం ను బుధవారం అందజేశారు. దేవీపట్నం మండలం ఇందుకూరు పేటలో కూటమి నాయకులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంకు విచ్చేసిన ఎమ్మెల్యే కు పోలవరం నిర్వాసితుల సమస్యలను వివరించారు. పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులుగా మారిన దేవీపట్నం పూడిపల్లి గ్రామాలకు గ్రామాలు ఖాళీ చేసి మూడేళ్లు అవుతున్నా నేటికీ నివాస గృహాలు పూర్తి కాలేదని ఆయా గ్రామాల ప్రజలు నిలువ నీడ లేక అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టుకోలేని పరిస్థితుల్లో నానా అవస్థలుపడు తున్నారని స్పష్టం చేశారు. ఇంకా భూమికి భూమి భూములు కోల్పోయిన వారికి నష్ఠ పరిహారం వంటివి ఇంకా చెల్లించలేదని వివరించారు. ప్రభుత్వం మారినా నిర్వాసితుల కష్టాలు మారలేదని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. బాధిత నిర్వాసితులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

నిత్యావసరాలు, చీరలు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఓం శ్రీకాశీవిశ్వేశ్వర నిత్యాన్నదన సేవా సమితి(కాశీ) హెచ్ఓ రాజమండ్రి వారి సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా వడ్డిగూడెం పంచాయతీ వడ్డిగూడెం కాలనీ గ్రామంలోని సుమారు 150 కుటుంబాల వారికి మండల సంగమేశ్వర దేవాంగ సంఘం అధ్యక్షుడు బీ రక సూర్యప్రకాశరావు సభ్యుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు చీరలు వరద బాధిత కుటుంబాల వారికి పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ కాలేపు రామచంద్ర రావు, నల్ల ఆనందకుమార్, మొలకల సత్యకుమార్, ములకల ఆనంద్, అల్లంకి నాగేశ్వరరావు, ములకల సూర్యచంద్రరావు, అంకం శంకర్రావు, వేమన సురేష్, కొండ రాధాకృష్ణ, గోరు వీరభద్ర రావు, ఎర్ర బ్రదర్స్, ములకల అశోక్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-దేవీపట్నం : పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను అనుసరిస్తూ జన సైనికుల ఆధ్వర్యంలో దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన సైనికుల ఆధ్వర్యంలో ఐదు రకాల మల్టీస్పెషల్టి ఆసుపత్రులు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూటమి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మఠం భాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయమంటే ఆషామాష కాదని పేద ప్రజల వద్దకే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వచ్చి వైద్య సేవలు అందించడం చాలా ఆనందమని కొనియాడారు. అదేవిధంగా వైద్య సేవలతో పాటు జన సైనికులు 50 వేల విలువ చేసే మందులు ఇవ్వడం జరిగిందని జన సైనికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.